జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

హయత్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్- 1 ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను గురువారం డిపో మేనేజర్ విజయ్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా మాసోత్సవాలను జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని డీఎం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల చేత భద్రతా సూక్తి ప్రతిజ్ఞ చేయించారు. ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. రోడ్డు మీద ప్రయాణం చేసే టప్పుడు ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని కోరారు. పెద్ద వాహనాలను నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. అదేవిధంగా మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని తెలిపారు. కార్మికులు డ్యూటీకి వెళ్లే ముందు ప్రతి రోజు భద్రతా సూక్తి ప్రతిజ్ఞ చేయిస్తామని డీఎం తెలిపారు.



హయత్‌నగర్ డిపోలో డ్యూటీకి వెళ్తున్న కార్మికుల చేత భద్రతా సూక్తి ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎం విజయ్

రోడ్డు భద్రతా నియమాలు విధిగా పాటించాలి

మన్సూరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు విధిగా పాటించాలని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ డ్రైవింగ్ పరీక్ష విధాన ప్రాంగణం ఇన్‌చార్జి ఆర్టీఓ అమర్‌నాథ్ సూచించారు. రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు గురువారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నాగోల్‌లోని ఆర్టీఓ కార్యాలయం వద్ద ప్రారంభించారు. నాగోల్‌లోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ డ్రైవింగ్ పరీక్ష విధాన ప్రాంగణం, నాగోల్ పోలీస్ స్టేషన్ సంయుక్తాధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఉత్సవాలను 'ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం- రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం' అనే నినాదంతో మూడు కిలోమీటర్ల మేర ర్యాలీ చేపట్టారు. ఈ హెల్మెట్ ధరించకుండా, సీటు బెల్టు పెట్టకుండా తదితర ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి పుష్పగుచ్ఛం అందించి వినూత్నంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు అనితారెడ్డి, శ్రీధర్, విష్ణుదీపక్ రెడ్డి, నాగోల్ ఎస్‌ఐ శివనాగప్రసాద్, మినిస్ట్రియల్ స్టాఫ్, నాగోల్ ఆర్టీఏ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఆర్టీఓ అమర్‌నాథ్

సీఎంకు శుభాకాంక్షలు



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్ ఆయన సతీమణి హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చెకొలేకర్ లక్ష్మి తదితరులు - చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి



హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మలక్‌పేట మార్కెట్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. - సైదాబాద్, ఆంధ్రజ్యోతి



హైదరాబాద్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- హైదరాబాద్, ఆంధ్రజ్యోతి

మహేశ్వరంలో పార్టీని పటిష్టం చేయండి

- బడంగ్‌పేట్ మేయర్‌కు సీఎం సూచన

సరూర్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి దంపతులు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ భర్తకు సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ పటిష్టతపై దృష్టి సారించాలని, నాలుగేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థి గెలిచేలా పార్టీ బలోపేతం కావాలని వారికి సూచించారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన మేయర్ పారిజాతారెడ్డి దంపతులు



అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రీడాకారిణి చందనకు చేయూతనిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి

ప్రతిభావంతులకు పేదరికం అడ్డు కాకూడదు

- యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్‌రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతులకు పేదరికం అడ్డు కాకూడదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కేపురం డివిజన్ ఎన్‌టీఆర్‌నగర్‌కు చెందిన యువ క్రికెట్ క్రీడాకారిణి చందన అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపికైన సందర్భంగా ఆయన గురువారం ఆమెను అభినందించి రూ. 25వేలు అందజేశారు. ప్రతిభకల వారి ఎదుగుదలకు పేదరికం అడ్డుగోడ కారాదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగస్వామిగౌడ్, జగిని రమేష్, శ్యాం, విప్లవ్, శ్రీకాంత్, కిషన్, సంతోష్ పాల్గొన్నారు.



డీఎం శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

బస్సు ట్రిప్పులను పెంచాలని డీఎంకు వినతి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): బలిజగూడ గ్రామానికి ఆర్టీసీ బస్సు ట్రిప్పులను పెంచాలని కోరుతూ గురువారం గ్రామస్థులు హయత్‌నగర్-2 డిపో మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కరోనా తర్వాత గ్రామానికి బస్సు ట్రిప్పులను పూర్తిగా తగ్గించారని దీంతో విద్యార్థులు, రైతులతో పాటు ఇతర ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రయాణికుల సమస్యను దృష్టిలో పెట్టుకుని గ్రామానికి బస్సుల ట్రిప్పుల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీనికి డీఎం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పు వెంకటేష్, బల్లెపు సతీష్‌కుమార్, పవన్, సందీప్‌యాదవ్ సాయికుమార్ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో మార్కెట్ చైర్‌పర్సన్ పూజలు

ఓల్డ్‌మలక్‌పేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఓల్డ్‌మలక్‌పేటలోని పోచమ్మ ఆలయంలో గురువారం హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చెకొలేకర్ లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పోచమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్, ఆలయ ప్రతినిధులు చౌకి రవికుమార్, సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ షకీల్, కిషన్‌సింగ్, చక్రపాణి, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్

వరదనీటి పైప్‌లైన్ పనుల్లో నాణ్యత పాటించాలి

మన్సూరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో ఎక్కడా నీరు నిల్వకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వరదనీటి పైప్‌లైన్ పనులను చేపట్టాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్ పరిధిలోని శ్రీఇంద్రప్రస్థకాలనీ రోడ్ నంబరు7 నుంచి బృందావన్‌కాలనీ వరకు రూ.30లక్షలతో 900 ఎంఎం వరదనీటి పైప్‌లైన్ పనులను గురువారం కార్పొరేటర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు సంభవించినప్పుడల్లా కాలనీలు వరదనీటితో నిండి పోతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, శ్రీఇంద్రప్రస్థ కాలనీ అధ్యక్షుడు కాలంశెట్టి హరిబాబు, బృందావన్‌కాలనీ సాయిబాబా, కాలంశెట్టి లయ, గోపాల్, నారాయణరెడ్డి, రాజేశ్వరీ, శేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : కేఎల్లార్

ఎల్బీనగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాలు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్‌కాలనీ, జింకలబావికాలనీ, వికాస్‌నగర్, క్రాంతినగర్, సాయికృష్ణనగర్, నర్సింహపురికాలనీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు, యువజన కాంగ్రెస్ నాయకుడు స్వరూప్‌రాజ్‌ల ఆధ్వర్యంలో కాలనీ కమ్యూనిటీహాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డిలను కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు కాలనీలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తు కాలనీలను సుందరంగా మలిచే కార్మికులను గుర్తించాలనుకోవడం చాలా గొప్పపని అన్నారు. డాక్టర్స్‌కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి వీఎస్ఎన్ శ్రీనివాస్‌రావులు లక్ష్మారెడ్డికి వివరించారు. కార్యక్రమంలో జిగిని రామ్మూర్తి, వన్నాడి శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, సురబోయిన వెంకటేష్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిని మహేందర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్‌రెడ్డి, బోయిని శంకర్‌యాదవ్, బేర బాలకిషన్, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి

యోగాసనాల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కొత్తపేట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సోహనమ్ అకాడమీ నిర్వహించిన యోగాసనాల పోటీల్లో కొత్తపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. గత ఏడాది డిసెంబర్ 29న నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో సోహనమ్ అకాడమీ వారు 4వ అంతర్ పాఠశాలల యోగాసనాల పోటీలు నిర్వహించారు. పోటీల్లో కొత్తపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నందిని రెండవ స్థానం సాధించగా, పూజిత మూడవ స్థానం, దివ్య నాలుగవ స్థానం సాధించారు. కళ్యాణి, నవీన్‌లు ప్రోత్సాహక బహుమతులు సాధించారు. విజేతలను గురువారం హెచ్ఎం విజయేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



యోగాసనాల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఏబీ బర్దన్‌కు ఘన నివాళి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్దన్ 9వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ ఆర్ఎన్ఆర్ కాలనీ ఫేజ్-3లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బర్దన్ చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రాచారి, రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్‌నాయక్, ప్రసాద్, నర్సింహ, సైదులు, వినోద్‌నాయక్, యాదగిరి, వీరేష్, శంకర్‌నాయక్, నర్సింహ, అరుణ, దేవమ్మ, సుభద్ర, లక్ష్మి పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

వనస్థలిపురం, జనవరి 2(ఆంధ్రజ్యోతి): డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కార్పొరేటర్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ యోజన పెంపుతో రైతుల హర్షం : ప్రతాప్

హయత్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు, రైతులకు మరింత చేరువ అయ్యేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. గురువారం తుర్కయంజాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పీఎం కిసాన్ యోజనను రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచడం జరిగిందని అన్నారు. గ్రామాలు, పట్టణాలలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని తగిన రీతిన ప్రచారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సేంద్రియ ఎరువులపైన సబ్సిడీ ప్రకటించినందుకు తెలంగాణ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తూళ్ల నర్సింహగౌడ్, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు బచ్చిగళ్ల రమేష్, కందాళ భలదేవ్‌రెడ్డి, భిక్షపతి, యూసుఫ్‌రెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్

కొత్తపేట వాసి జానారెడ్డికి గణితంలో డాక్టరేట్



కొత్తపేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కొత్తపేట వాసి సుంకిరెడ్డి జానారెడ్డికి గణితంలో అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. కొత్తపేటకు చెందిన సుంకిరెడ్డి మాధవరెడ్డి, వెంకటమ్మల కుమారుడు సుంకిరెడ్డి జానారెడ్డి నగరంలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్‌ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఎ స్ట్రెచింగ్ షీట్ ఇన్ ప్రజెన్స్ ఆఫ్ మాగ్నెటిక్ ఫీల్డ్ అనే అంశంపై అన్నామలై యూనివర్సిటీలో ఆయన పరిశోధన చేశారు. అన్నామలై యూనివర్సిటీ గణితశాస్త్ర ఆచార్యుడు వలసమీ, వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ గణితశాస్త్ర ఆచార్యుడు డా.డీ.శ్రీనివాస్ రెడ్డిల పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేశారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన జానారెడ్డి డాక్టరేట్ పొందడంతో బంధువులు, స్నేహితులు, సహ అధ్యాపకులు ఆయనను అభినందించారు.

కిరణ్ కుటుంబానికి అండగా ఉంటాం

సైదాబాద్ : ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ కిరణ్ కుటుంబానికి అండగా ఉంటామని హైదరాబాద్ నగర పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నల్ల శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం సైదాబాద్ ఆస్మాన్‌ఘడ్ బస్తీలో జనావత్ కిరణ్ మృతదేహానికి సంఘ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిమ సంస్కారాల నిమిత్తం నగర పోలీస్ కమిషనర్ సంక్షేమ నిధి నుంచి రూ.30వేలు, సహకార సంస్థ నుంచి రూ.50వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కంప శ్రీశైలంతో సభ్యులు పాల్గొన్నారు. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కిరణ్(2014 బ్యాచ్) బుధవారం సాయంత్రం కుటుంబకలహాలతో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

చంపాపేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని ఆయా కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లోని పవన్‌పురికాలనీ, ఉదయ్‌నగర్‌కాలనీ, సూర్యానగర్‌కాలనీ, ఎంఆర్ఆర్‌కాలనీలలో గురువారం కార్పొరేటర్ జలమండలి, జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాలలో డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో సుమారు వంద కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. ఎగువన ఉన్న మహేశ్వరం నియోజకవర్గంలోని ఇన్నర్‌రింగ్‌రోడ్ వెలుపల ఉన్న బాలాపూర్, మీర్‌పేట, జిల్లెలగూడా, పహడీషరీఫ్, జీహెచ్ఎంసీ పరిధిలోని హస్తినాపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల నుంచి చంపాపేట డివిజన్‌లోకి వరదనీరు పెద్దఎత్తున వస్తుందన్నారు. మందమల్లమ్మ చౌరస్తా నుంచి సాగర్‌రింగ్‌రోడ్ మీదుగా ఎల్బీనగర్ చౌరస్తా నుంచి కామినేని ఆస్పత్రి, నాగోల్ మీదుగా మూసీనదిలోనికి వరదనీరు వెళ్లేందుకు టన్నల్ ఏర్పాటు చేసేందుకు ఎంపీ ఈటల రాజేందర్ నియోజకవర్గ నిధులను వినియోగించనున్నట్లు కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఆయా కాలనీలలో అవసరం ఉన్న చోట్ల సీసీ రహదారులు, వాటర్‌లైన్లు, యూజీడీలకు ప్రతిపాదనలు తీసుకొని నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, రాములు, రాజేందర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉదయ్‌నగర్‌కాలనీలో కాలనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ నియంత్రణకు చేయూతనివ్వాలి

చాదర్‌ఘాట్ : సైబర్ క్రైమ్స్‌ను అరికట్టడంలో, ప్రాణాంతకమైన డ్రగ్స్‌ను నియంత్రించడంలో పోలీసులకు విద్యార్థులు చేయూతనివ్వాలని మలక్‌పేట ఎస్‌ఐ సురేష్ విజ్ఞప్తి చేశారు. గురువారం దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో సైబర్‌క్రైమ్స్, డ్రగ్స్ నియంత్రణపై విద్యార్థులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వాట్సాప్‌లో పోస్టులు, ఫోన్లకు కాల్స్ వస్తున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకుల పేరుతో ఖాతాలకు కేవైసీ అప్‌డేట్ చేసేందుకు సమాచారం అడుగుతున్నారని, కేసులు నమోదయ్యాయని వాటి నుంచి తప్పించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఇలాంటి వాటి పై ఏ ఒక్కరికి కూడా సమాచారం గాని, డబ్బులు ఆన్‌లైన్‌లో పంపడం వంటివి చేయవద్దని ఆయన సూచించారు. ఇలాంటి వాటికి స్పందిస్తే బ్యాంకు ఖాతాలోని డబ్బులు మాయమైపోయే ప్రమాదముందన్నారు. అదేవిధంగా ప్రాణాంతకమైన డ్రగ్స్‌ను ఎవరైనా విక్రయించినా, వాడినా చట్టపరంగా నేరమన్నారు. డ్రగ్స్‌ను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పేద నాయీ బ్రాహ్మణుడికి సీపీఎన్ఆర్ ట్రస్ట్ చేయూత

సరూర్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌కు చెందిన పేద నాయీబ్రాహ్మణ యువకుడు సుశాంత్ బాలాపూర్ చౌరస్తాలో హెయిర్‌కటింగ్ సెలూన్ ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక స్థోమత సరిపోకపోవడంతో గురువారం ఆయన సీపీఎన్ఆర్ ట్రస్ట్‌ను ఆశ్రయించాడు. దాంతో ట్రస్ట్ చైర్మన్ చిగిరింత దయారెడ్డి వెంటనే స్పందించి ఆయనకు రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. షాపును సక్రమంగా నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా దయారెడ్డి ఆయనకు సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మన్సూరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థలో జీఎస్‌ఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరం-2025 క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేష్, రీజినల్ కార్యదర్శి మధిర సత్యనారాయణల ఆధ్వర్యంలో సంస్థ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సూరజ్ దామోజీ పట్వాజే విచ్చేసి క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగులకు, అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డీడీజీలు ఎల్‌పీ సింగ్, ఎస్ఎన్ పాత్ర, అన్షుమన్ ఆచార్య, డైరెక్టర్ హర్మోహన్‌మిశ్రా, జాయింట్ డైరెక్టర్ ఎస్.తారకేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ బి.శ్రీనివాసరావు, బి.ఆనంద్‌కుమార్, ఎ.మేఘరాజ్ పాల్గొన్నారు.

మిధానీ సీఎండీగా గౌరీశంకర్ రావుకు అదనపు బాధ్యతలు



చంపాపేట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : కంచన్‌బాగ్‌లోని కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ మిశ్ర ధాతు నిగమ్(మిధానీ) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్(సీఎండీ)గా మిధానీ డైరెక్టర్(ఫైనాన్స్), సీఎఫ్‌ఓ గౌరీశంకర్‌రావు నరంశెట్టికి అదనపు బాధ్యతలను అప్పగించారు. గురువారం సీఎండీగా గౌరీశంకర్‌రావు అదనపు బాధ్యతలు స్వీకరించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు శంకర్‌రావు సీఎండీగా కొనసాగనున్నారు. గౌరీశంకర్‌రావు వృత్తిరీత్యా చార్టర్డ్ అకౌంట్ కాగా 2020లో మిధానీ డైరెక్టర్(ఫైనాన్స్)గా బాధ్యతలు చేపట్టారు.

డిజిటల్ అరెస్టు పేరుతో మోసపోయిన బాధితురాలికి ఊరట

- రూ.70,01,788 తిరిగి బాధితురాలి ఖాతాలోకి బదిలీ
- సకాలంలో స్పందించిన ఎల్బీనగర్ సైబర్ పోలీసులు

కొత్తపేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): రాచకొండ ఎల్బీనగర్ సైబర్ పోలీసులు సకాలంలో స్పందించడంతో డిజిటల్ అరెస్టు పేరుతో మోసపోయిన బాధితురాలికి ఊరట లభించింది. రూ.70,01,788 తిరిగి బాధితురాలి ఖాతాలోకి బదిలీ చేయించారు. రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ ప్రాంతానికి చెందిన గీతా ఉపాధ్యాయ(65) డిసెంబర్ 8న సైబర్ మోసగాళ్లు ఆమెకు వాట్సాప్ కాల్ చేసి డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించారు. ముంబయ్ సైబర్ క్రైమ్ అధికారినని, మోహిత్‌శర్మగా పరిచయం చేసుకుని ఎంహెచ్ 1045/2024 ఎఫ్ఐఆర్ నమోదయిందని, ఓ సిమ్‌కార్డుతో బాధితురాలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిందంటూ 24ఫిర్యాదులు అందాయని ఆమెను బెదిరించడం మొదలుపెట్టారు. నరేష్ గోయల్ అనే మోసగాడు బాధితురాలి పేరు చెప్పి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో చేర్చాడంటూ నకిలీ అధికారి సునీల్‌దత్ దూబే ఫోన్‌లో పేర్కొన్నాడు. బాధితురాలి బ్యాంకు ఖాతా తదితర వ్యక్తిగత వివరాలు ప్రస్తావించడంతో ఆమె తీవ్ర ఆందోళన కు గురయింది. ఈ కేసు నుంచి బయట పడాలంటే తమ ఖాతాల్లోకి డబ్బు బదిలీ చేయాలని సైబర్ మోసగాళ్లు నమ్మబలికారు. బాధితురాలు, ఎఫ్‌డీల్లో, పీపీఎఫ్‌లలో దాచుకున్న డబ్బుయ కోటీ 58లక్షల70వేలను పలు దఫాలుగా మోసగాళ్ల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసింది. తాము తెలిపిన విషయాలను ఎవరితోనూ పంచుకోవద్దని మోసగాళ్లు ఆమెను బెదిరించారు. ఆ తర్వాత బాధితురాలు ఎల్బీనగర్‌లోని రాచకొండ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీపీ సుధీర్‌బాబు మార్గదర్శకంలో సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ ఏసీపీ శివశంకర్ ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. బాధితురాలు కోల్పోయిన మొత్తంలో ఉత్తరప్రదేశ్ మురాదాబాద్ ఐసీఐసీఐ బ్యాంకు ఖాతా నుంచి రూ.70,01,788 తిరిగి బాధితురాలి ఖాతాలోకి బదిలీ చేయించారు. ఈ కేసులో కొందరు నిందితులను పట్టుకున్నట్లు సమాచారం. ఈ బృందంలో సకాలంలో కేసు ను ఛేదించడంలో సఫలమైన డీసీపీ నాగలక్ష్మిని, ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ బృందాన్ని సీపీ అభినందిచారు.

మోసపూరిత లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మోసపూరిత లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. అనుమానాస్పద కాల్స్‌కు స్పందించవద్దని, సైబర్ మోసాల బారిన పడిన వారు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించి, ఫిర్యాదు చేయాలని కోరారు.

In the Court of the Principal Civil Judge (Senior Division), Rajampet.
O.S. No. 12/2024
1) కోవూరు శంకరయ్య నాయుడు,
2) కటారు లక్ష్మమ్మ - వాదులు
V/s
1) కోవూరు శిద్ధయ్య నాయుడు @ శిద్ధయ్య వగైరాలు - ప్రతివాదులు
3వ ప్రతివాదికి సమను
3వ ప్రతివాది చెరకూరి రమ్య తండ్రి శిద్ధయ్య నాయుడు, డి.నెం.9-7-121/1, 1వ ఫ్లోర్, మారుతి నగర్, సంతోష్‌నగర్ కాలనీ ఎదురుగా, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణా స్టేట్.
పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీపైన మరియు ఇతర ప్రతివాదులపై పై కనిన వాదులు పై తెల్పిన కోర్టులో దావా ఆస్తిపై తమ హక్కును దృఢపరుస్తూ శాశ్వత ఇన్‌జన్‌క్షన్ కోరియున్నారు. మీ హాజరు నిమిత్తము పై దావా 22-1-2025 తేది వాయిదా వున్నది. కావున పై తేది ఉదయం 10.30 గంటలకు స్వయంగా కాని వకీలు ద్వారా గాని హాజరయి ఆక్షేపణలున్న, తెల్పుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
"By order of the Court"
T. Raghunath Reddy, Advocate, Rajampet